ప్రజా సేవలో ఉన్న తృప్తి మరేదాంట్లో లేదు



హెచ్‌ఏఎల్ పార్కు, గౌరినగర్‌లో కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం



- పాదయాత్రలో అడిగిన ప్రతి పనిని చేసి చూపిస్తున్నాం
- నియోజకవర్గంలో 95శాతం అభివృద్ధి పనులు పూర్తి
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఓల్డ్ బోయిన్‌పల్లి: ప్రజలకు సేవ చేయడంలో ఉన్న తృప్తి మరేదాంట్లో లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హెచ్‌ఏఎల్ కాలనీలో రూ.72లక్షలతో తీర్చిదిద్దిన హెచ్‌ఏఎల్ పార్కు, రూ.22 లక్షలతో నిర్మించిన గౌరినగర్ కమ్యూనిటీహాల్‌ను ఆయన కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో నియోజకవర్గంలో 95శాతం వరకు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులకు శంకుస్థాపనలు నిర్వహించి త్వరితగతిన పూర్తి చేస్తూ వస్తున్నామని తెలిపారు. పాదయాత్రలో ప్రజలు అడిగిన ప్రతి పనిని చేసి చూపిస్తున్నామని... ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని పేర్కొన్నారు.

కూకట్‌పల్లి గ్రేటర్‌కే తలమానికం కావాలనే ఏకైక లక్ష్యం..

◆ కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేస్తున్న చేసిన అభివృద్ధి గ్రేటర్ హైదరాబాద్‌కే తలమానికం కావాలనే ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన మౌళిక సదుపాయలను కల్పిస్తూ అభివృద్ధికి పెద్దపీట వేశామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. వారి సంక్షేమమే ధ్యేయంగా దేశంలోని సంక్షేమ పథకాలను అమలు చేసి వారికి అందించిన ఘనత మన ముఖ్యమంత్రిదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీసుకున్నాయని అన్నారు.

అహ్లాదకరంగా హెచ్‌ఏఎల్ పార్కు అభివృద్ధి...

◆ హెచ్‌ఏఎల్ పార్కు ప్రజలకు అహ్లాదకరంగా ఉండాలనే లక్ష్యంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఉదయం వాకింగ్‌కు, ఓపెన్ జిమ్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. మద్యాహ్నం, సాయంత్రం సమయంలో ప్రజలు పార్కులో సేద తీరేలా వివిధ రకాల మొక్కలు, పచ్చని గడ్డీ, మంచినీటి సౌకర్యం, పిల్లల ఆటవస్తువులు, టాయిలెట్లు ఏర్పాట్లు చేయించామని పార్కుకు వస్తే బయట ప్రపంచం గుర్తుకు రాకుండా తీర్చిదిద్దామన్నారు. ప్రజలు కూడా పార్కును పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని కోరారు.

◆ పార్కు చుట్టూ గోడను గేట్లను ఏర్పాటు చేయడంతో ఆకట్టుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ గోవర్ధన్‌గౌడ్ డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్, నాయకులు బల్వంత్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు, కర్రె జంగయ్య, ఉదయరాణి, ఇర్ఫాన్, మేకల హరినాథ్, ఖదీర్, పోచయ్య, బుర్రి యాదగిరి, హెచ్‌ఏఎల్ కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాంబాబు, ఉపాధ్యక్షుడు కనకదాస్ తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

యాపిల్ ప్రివిలైజ్ కార్డు ఆవిష్కరణ

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ కాలనీలోని యాపిల్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో శనివారం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నామమాత్రపు రుసుంతో కూడిన యాపిల్ ప్రివిలైజ్ కార్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ లీ ఫార్మా డైరెక్టర్ వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధనార్జనే ధ్యేయం కాకుండా పేద, మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని రాయితీతో కూడిన హెల్త్‌కార్డులు అందజేయటం శుభపరిణామమని నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ అన్నారు.

కుట్టు మెషిన్ల పంపిణీ



కూకట్‌పల్లి: టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ఖార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుట్టు మెషిన్లను అందజేస్తున్నారు. అందులో భాగంగా కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ శనివారం కుట్టు మెషిన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖార్డ్ సంస్థ ప్రతినిధి లక్ష్మణ, మీన, నాయకులు సంతోష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



చిన్నారులు ప్రదర్శించిన వివిధ నమూనాలు

ఆల్విన్‌కాలనీ: న్యూ ఎరా హైస్కూల్‌లోని కిండర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు చిన్నారుల్లో ఆసక్తిని, అభిరుచిని కలుగజేశాయి. ముఖ్యంగా చిన్నారులు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించటం అనేది కత్తిమీద సాము వంటిది అని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఇటువంటి ప్రదర్శనల ద్వారా పిల్లలను ఆలోచించేలా, నూతనత్వాన్ని, ప్రశ్నించేతత్వాన్ని, ధైర్యంగా మాట్లాడే వంటి సద్గుణాలను పెంపొందిస్తాయన్నారు. వారిలోని సృజనాత్మకతను వెలుపలకు తీస్తూ, బలమైన పునాదులు వేస్తున్న ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందిస్తూ, ఆరోగ్యవంతమైన పోటీతత్వాన్ని కలగచేయటం ముఖ్య ఉద్దేశమన్నారు. పిల్లల భవిష్యత్తే న్యూ ఎరా హైస్కూల్‌లోని ఉన్నతికి కారణమని పేర్కొన్నారు.

జేపీనగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

మూసాపేట: మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జేపీనగర్‌లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శనివారం ఏఈ పవన్‌తో కలిసి పర్యటించారు. అనంతరం జేపీనగర్ సంక్షేమ సంఘం సభ్యులతో సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా తెలంగాణ ఏర్పడిన తరువాత జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి వల్ల 60 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలు కూడా పరిష్కారం అయ్యాయని తెలిపారు. 9 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలుపుతూ.. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ.. అధికారుల సమక్షంలో అక్కడికక్కడే పరిష్కారం చేస్తున్నామని పేర్కొన్నారు. పాదయాత్రలో భాగంగా స్థానికులు సీసీ రోడ్డు కోసం అభ్యర్థించగా త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైమన్ పాస్టర్ స్వామి నాయుడు, జనార్ధన్‌రెడ్డి, రాజ్యలక్ష్మీ, ఉమారెడ్డి, మాధవ్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



జేపీనగర్‌లో సమస్యల పరిష్కారానికి పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

నేడు భట్రాజు సంఘం ఆత్మీయ సమ్మేళనం

అల్విన్‌కాలనీ: తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం నూతన కార్యవర్గ జిల్లా సమావేశం ఆదివారం ఉదయం 9గంటలకు ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1లోని సాయి కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు పాపకంటి గోవిందర్, ప్రధాన కార్యదర్శి కోలహలం భగవత్సరాజు, కోశాధికారి గూండాభట్లు సత్యనారాయణ రాజు, ఈసీ మెంబర్ చక్రహరి శ్రీనివాసరాజులో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విచ్చేయుచున్నారని తెలిపారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర భవన నిర్మాణ చైర్మన్ కూరపాటి భూపతి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణ చందర్‌రాజు, ఆత్మీయ అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, సభా అధ్యక్షుడిగా రాష్ట్ర మాజీ యువజన సంఘం అధ్యక్షులు బొల్లేపల్లి సీతారామరాజు పాల్గొనున్నట్లు ఈ కార్యక్రమంలో భట్రాజు సోదర సోదరీమణులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

బాలానగర్: ఫతేనగర్ డివిజన్ ఎబీఎస్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ముమ్మారెడ్డి ప్రేమకుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు ఉచితంగా కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ 9 సంవత్సరాల సుపరిపాలన విజయవంతమైన సందర్భంగా రాందేవ్‌రావ్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 200 మందికి ఉచిత వైద్య కంటి పరీక్షలతో పాటు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఫతేనగర్ మాజీ కార్పొరేటర్ కృష్ణగౌడ్, మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, ఉదయ్, వినోద్‌గౌడ్, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారితో సంస్థ నిర్వాహకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



ఆశావర్కర్ల ఆందోళనకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

- టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

బాలానగర్: బాలానగర్ చౌరస్తా ఎంఆర్‌ఓ కార్యాలయం వద్ద సమస్య పరిష్కారం కోసం 13రోజులుగా ఆశావర్కర్లు ఆందోళనలో భాగం శనివారం వంటా–వార్పు కార్యక్రమం నిర్వహించారు.ఆశావర్కర్ల ఆందోళనకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మద్దుతు తెలిపి మాట్లాడారు. గతంలో ముఖ్యమంత్రి ఆశావర్కర్లను క్రమబద్ధీకరించి రూ.18వేల జీతాన్ని ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.ప్రభుత్వం ఇప్పటి వరకు వాటిని అమలు చేయకపోవటంతో వారు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు.మంత్రి కేటీఆర్ ఆశావర్కర్లు వినతిపత్రం ఇస్తామన్నా దానిని తీసుకునే పరిస్థితిలో లేరన్నారు.

◆ కరోనా సమయంలో ఆశావర్కర్ల సేవలు మరువలేనివని అన్నారు. నిత్యం ప్రజాసేవలో ఉండే వారిని ప్రభుత్వం చులకనగా చూడటం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆశావర్కర్ల సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఆశావర్కర్లపై కక్ష సాధింపు ధోరణి మానుకొని వెంటనే ఆశావర్కర్ల వేతనం పెంచి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సెక్రటరీ రాజశేఖర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కె. రమేష్, బాలాజీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణరాజ్‌పుత్, ఫతేనగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, జ్యోతి, రమాదేవి, విజయలక్ష్మి, భారతమ్మ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల పునర్‌నిర్మాణానికి శంకుస్థాపన



నూతన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్‌లో కోటి రూపాయల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే నిధులతో చేపట్టబోయే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పునర్ నిర్మాణ పనులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైదర్‌నగర్ పాఠశాల భవనం చాలా పురాతనమైనదని.. శిథిలావస్థకు చేరుకోవటంతో దాని స్థానంలో కొత్త భవనం నిర్మించటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యా రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ప్రవేశపెట్టడం, గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయటం, రాష్ట్రంలో విద్యారంగంలో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. పాఠశాల్లో మెరుగైన వసతులు కల్పించి, విద్యార్థులు చదువుకోవటానికి అనువైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో బచ్‌పన్ విద్యార్థులకు పతకాల పంట

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని బచ్‌పన్ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో వివిధ పతకాలను సాధించారు. ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు సోనిపట్ ఢిల్లీలోని గేట్‌వే స్కూల్‌లో జరిగిన క్రీడా పోటీల్లో బచ్‌పన్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఫుట్ బాల్ ప్లేయర్ బైచుంగ్ భూటియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అకడమిక్స్, ఫైన్ ఆర్ట్స్, స్పోర్ట్స్, రోబోటిక్స్ కాంపిటేషన్‌లో బచ్‌పన్ విద్యార్థులు జాతీయ లెవల్ పోటీల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను సాధించారు. ఈ సందర్భంగా బచ్‌పన్ సీఈఓ అజయ్ గుప్త, ఏహెచ్‌సీఎస్ రీజనల్ డైరెక్టర్ కె. శ్రీకాంత్‌రెడ్డి, కూకట్‌పల్లి డైరెక్టర్ కె. మురళీధర్‌రెడ్డిలు పతకాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

పాదయాత్రకు తరలిన ఎంఎస్‌ఎఫ్ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ: శీతకాలం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పాస్ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ఆలంపూర్ నుంచి చేపట్టిన పాదయాత్రలో పాల్గొనేందుకు ఎంఎస్‌ఎఫ్ నాయకులు ఓయూ నుంచి తరలివెళ్లారు. శనివారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఎంఎస్‌ఎఫ్ అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ బస్సుకు జెండాఊపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ చేపట్టి మాదిగ, మాదిగల ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సూరన్న, ఉపేందర్, నర్సయ్య, శ్రీనివాస్, శివకుమార్, నాగేందర్, మండ్ల రవి, బాలునాయక్ పాల్గొన్నారు.



తెలంగాణ ఆడబిడ్డలకు 'బతుకమ్మ కానుక'

అల్విన్‌కాలనీ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు సారెగా అందిస్తున్న బతుకమ్మ చీరలను ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్ 1 దీన్‌దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ పేదింటి ఆడపడుచులు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ సర్కార్ బతుకమ్మ చీరలను అందిస్తోందన్నారు. బతుకమ్మ చీరలను నేత కార్మికులచే తయారు చేయించి వారి బతుకుల్లో వెలుగులు నింపుతున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, సీఓ ముస్తఫా, శివరాజ్‌గౌడ్, బి. వెంకటేష్ గౌడ్, సంపత్‌రెడ్డి, రఘు, నరసింగరావు, వాసుదేవరావు, జనార్దన్, నాగేశ్వరరావు, జీవన్‌రెడ్డి, మౌలానా, కుమారాచారి, శంకర్, వెంకటేశ్వర్లు, హేమలత, రేణుక, సురేఖ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



అల్విన్‌కాలనీ డివిజన్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

వివేకానందనగర్ డివిజన్‌లో....

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో శనివారం వివేకానందనగర్ డివిజన్‌లోని వెంకటేశ్వరనగర్ పీజేఆర్ ఫంక్షన్‌హాల్‌లో, బాగ్ అమీర్ వార్డు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని మహిళలకు ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రాంనరేష్ నగర్‌లో....

భాగ్యనగర్‌కాలనీ: తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పర్వదినం పురస్కరించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు అందించిన బతుకమ్మ చీరలను రాంనరేష్ నగర్‌లో శనివారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పర్వదినం సందర్భంగా ఆడపడుచులకు ఉచితంగా చీరలను పంపిణీ చేశామన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ సంప్రదాయాన్ని చాటి చూపిన ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనేక దశాబ్దాలుగా దగాపడ్డ వస్త్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం జీవం పోసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, కాలనీ వాసులు వెంకటయ్య యాదవ్, సత్యనారాయణ, నక్క సరేష్, మహేందర్‌రెడ్డి, విమల, స్వప్న, దుర్గ, సంధ్య, సుధా, లక్ష్మీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



వివేకానందనగర్ డివిజన్‌లో చీరలను అందజేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



హైదర్‌నగర్ డివిజన్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

ఇంటింటికీ బీజేపీ భరోసా పాదయాత్ర

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్ 7వ ఫేజు, ఫతేనగర్ డివిజన్‌లో బీజేపీ భరోసా పాదయాత్ర శనివారం నిర్వహించారు. ఈ పాదయాత్రలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పలు పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అందరికి ఆరోగ్యకరమైన జీవితం, నారీ నారాయణి మహిళా సాధికారత, మధ్యతరగతి సులభతర జీవితం, స్వోక్ష భారతదేశం, మౌలిక సదుపాయాలు అపూర్వ వృద్ధి, ఈశాన్య రాష్ట్రాల చరిత్రక అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వరరావు